కేసీఆర్ ప్రసంగం కోసం దేశ ప్రజలు ఎదురుచూస్తున్నారు

- వరంగల్ సభతో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు
- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల : గౌస్‌కు గులాబీ కండువా కప్పుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్, ఏప్రిల్ 26 : బీఆర్ఎస్ రజతోత్సవ సభలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ ప్రసంగం కోసం దేశ ప్రజలందరూ ఎదురు చూస్తున్నారని, కేసీఆర్‌ను చూసేందుకు, ఆయన మాటలు వినేందుకు తెలంగాణ వ్యాప్తంగా పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున సభకు తరలి వస్తున్నారని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం పల్లెలు, పట్టణాలు, కాలనీల్లో పార్టీ బాధ్యులు గులాబీ జెండాలను ఎగురవేసిన తర్వాత వరంగల్ సభకు తరలి రావాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 16 నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. అందుకే ఓడిపోతామనే భయంతో సీఎం రేవంత్‌రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. వరంగల్ సభతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు ఖాయమన్నారు. వరంగల్ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ పల్లె విజయ్, మాజీ ఎంపీటీసీలు గుర్రం గణేశ్, రాచకొండ వెంకట్‌గౌడ్, మాజీ సర్పంచ్ చెట్టిపల్లి జానయ్య, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

చిట్యాల : పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ శనివారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాడు. మాజీ ఎమ్మెల్యే ఆయనకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బీఆర్ఎస్ చిట్యాల అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, ఆగు అశోక్, జిట్ట శేఖర్, ఆవుల ఆనంద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నిడమనూరు : ముకుందాపురంలో వాల్‌రైటింగ్స్ రాస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య

మిర్యాలగూడ, ఏప్రిల్ 26: బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సభకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్తున్నట్లు పేర్కొన్నారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాల అభివృద్ధి కోసం మాజీ సీఎం కేసీఆర్ కృషి చేశారని అన్నారు. దామరచర్లలో దేశానికే తలమానికమైన 4వేల మెగావాట్ల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించినట్లు తెలిపారు. రజతోత్సవ సభకు నియోజకవర్గం నుంచి 256 కార్లు, 47 స్కూల్ బస్సులు, 20 ఆర్టీసీ బస్సుల్లో మొత్తం 4170 మంది తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. దాంతో పాటు చాలా మంది సొంత వాహనాల్లో వస్తున్నారని పేర్కొన్నారు.

విద్యార్థిలోకం తరలిరావాలి

నకిరేకల్ : నేడు వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు విద్యార్థిలోకం అధికంగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి గోలి శివప్రసన్న కుమార్ పిలుపునిచ్చారు. నకిరేకల్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రజతోత్సవ సభకు బీఆర్ఎస్‌వీ నాయకులు, విద్యార్థులు, అభిమానులు రావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కొండ గణేశ్, కృష్ణ, ప్రసాద్, రాములు, సాయి, సైదులు, వెంకటేశ్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు కదం తొక్కాలి

నిడమనూరు : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నేడు జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ దండు కదం తొక్కాలని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య పిలుపునిచ్చారు. శనివారం ఆయన నిడమనూరు, త్రిపురారం మండలాల్లో రజతోత్సవ సభ విజయవంతానికి విస్తృత ప్రచారం చేశారు. రజతోత్సవ సభలో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలోని వైఫల్యాలను అధినేత కేసీఆర్ ఎండగట్టనుండటంతో రైతులు, యువకులు, మహిళలు సభకు తరలివెళ్లేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు.

గులాబీ జెండాలు రెపరెలాడాలి

మర్రిగూడ : వరంగల్‌లో ఆదివారం నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని పార్టీ సీనియర్ నాయకుడు సంగెపు గిరినేత పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని సరంపేట ఎక్స్ రోడ్డు వద్ద విలేకరులతో మాట్లాడారు. పార్టీ రజతోత్సవం సందర్భంగా గ్రామాల్లో పార్టీ జెండాలను ఎగుర వేయాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కార్మిక లోకం కదలిరావాలి

నకిరేకల్ : బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలువేరు ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు, అభిమానులు బీఆర్ఎస్ సభకు తరలిరావాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలోనే కార్మికులకు న్యాయం జరిగిందని, అందుకే కార్మికులంతా కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

కట్టంగూర్ : బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి గోలి శివప్రసన్నకుమార్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సభకు విద్యార్థులు, రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో సభ్యత్వ నమోదుతో పాటు బీఆర్ఎస్వీ కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల

కాంగ్రెస్ అరాచకాలు భరించలేకే బీఆర్ఎస్‌లోకి..

- కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 26 : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి గ్రామాల్లో అధికార పార్టీ అరాచకాలను భరించ లేక ఆ పార్టీకి చెందిన యువత బీఆర్ఎస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ 50 కుటుంబాలు నల్లగొండలోని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కంచర్ల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, మాయమాటలతో మోసం చేసిందని, ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వమే ఈ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని భావిస్తూ స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన కాంగ్రెస్ యువ నాయకులు చెందిన ఆర్. శివకుమార్, రుద్రాక్షి సాయి, రుద్రాక్ష స్వామి, ఆర్. కుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను పట్టించుకోవడం లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదనే బీఆర్ఎస్‌లో చేరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, గాదె రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ తుమ్మల లింగస్వామి, బడుపుల శంకర్, మామిళ్ల సైదులు, కోట్ల జపాల్‌రెడ్డి, మునుపాటి మహేశ్, కడారి వెంకన్న, సుంకరబోయిన వెంకన్న, మేడ సైదులు, చెరుకు శ్రీకాంత్, రాజేశ్, ఆంజనేయులు, చిన్న శివ, జయంత్, శ్రీకాంత్, ధోని, ఎల్లేశ్ పాల్గొన్నారు.

గుండ్రాంపల్లిలో మైనార్టీల శాంతి ర్యాలీ

కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న ముస్లిం మైనార్టీలు

చిట్యాల, ఏప్రిల్ 26 : పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మండలంలోని గుండ్రాంపల్లిలో శుక్రవారం రాత్రి ముస్లిం మైనార్టీలు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉగ్రవాదానికి, పాకిస్థాన్ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకొని మృతులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు జహంగీర్, స్థానికులు మోసిన్, అసద్ అలీ, వాజిద్, బాబా, యూసుఫ్, గాలిబ్, హన్ను పాల్గొన్నారు. మండలంలోని వెల్మినేడులో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.పహల్గాం మృతులకు నివాళులర్పించారు. డీవైఎఫ్ఐ మండలాధ్యక్షుడు నరేశ్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అరూరి ప్రణీత్, నాయకులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client R. JHANSI RANI W/O.R.KRISHNA PRASAD, is intending to enter into Sale deed with Smt.Guduru Shruthi W/o.Guduru Radha Krishna Reddy, for Purchasing Property i.e. peace and parcel of Agricultural land in Sy.No.49/ఆ1/3, admeasuring Ac. 0-1500 gts, situated at Nemarugomula Village, Bibinagar Mandal, Yadadri Bhuvanagiri District, vide Sale Deed Doct.No.55/2024 of Government of Telangana, Dharani. If any person/s, Financial Institutions, Banks, Government etc. have got any objection or any rights, title, or interest whatsoever in respect of the above transaction, they shall/ intimate me about the same along with original documents within 7 days or else my client shall go ahead with the above deal and in default the sale will be completed and objection if any received thereafter may be deemed to have been waived.

Sattor Raghavender Goud, Advocate
#. 3-6-260, Flat No. 303, Madhuri Mansion, Himayatnagar, Hyderabad-500029.
Ph: 9885666866
Email: advocateraghavender@gmail.com

నేడు అవగాహన సదస్సు

నిడమనూరు, ఏప్రిల్ 26 : భూ భారతి చట్టంపై ఆదివారం ఉదయం మండల కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తాసీల్దార్ జంగాల కృష్ణయ్య తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సదస్సులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. అధికారులు, ప్రజలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

29న మిర్యాలగూడలో బార్ కేటాయింపునకు లాటరీ

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 26 : మిర్యాలగూడలో రద్దయిన బార్‌ను ఇతరులకు కేటాయించేందుకు దరఖాస్తుల స్వీకరణ పూర్తయిందని, ఈ నెల 29 లాటరీ పద్ధతిలో అర్హులను ఎంపిక చేస్తామని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.సంతోశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బార్ కోసం మొత్తం 226 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 29న ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టరేట్‌లోని ఉదయదిత్య భవన్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి లాటారీ పద్ధతిలో లబ్ధిదారుడిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు ఉదయం 10 గంటల వరకు హాజరు కావాలని సూచించారు.

మేడే సభను జయప్రదం చేయాలి : సీఐటీయూ

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 26 : మే డే సందర్భంగా వచ్చే నెల 1న పోచంపల్లిలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు కోరారు. పట్టణంలో మున్సిపల్ కార్మికులతో శనివారం సమావేశం నిర్వహించారు. అనంతరం మేడే కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి పెట్టుబడిదారులకు కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. మే డే బహిరంగ సభకు కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు దుబ్బాక జగన్, కార్మికులు పాల్గొన్నారు.

పలువురి కుటుంబాలకు సిద్ధార్థ పరామర్శ

మిర్యాలగూడ, ఏప్రిల్ 26: పట్టణంలోని ఈదులగూడ 4వ వార్డుకు చెందిన దొండ శివ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ ఈదులగూడకు వెళ్లి శివ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. దాంతో పాటు ఇటీవల ప్రమాదంలో మృతిచెందిన చల్లా కల్యాణ్ కుటుంబసభ్యులను సైతం సిద్ధార్థ పరామర్శించారు. ఆయన వెంట బొడ్డు నందకిశోర్, చిమట శ్రీనివాస్, ఎలుగుబెల్లి నాగరాజు, రాజు, యాదగిరి, సైదులు, బంటు శ్రీను, దుర్గాప్రసాద్, నరేశ్, వెంకటరామయ్య, కిశోర్ స్థానికులు ఉన్నారు.

'28న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి'

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 26 : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం వ్యక్తిగత ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, సత్యనారాయణరెడ్డి, శ్రీశైలం, సత్తయ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

రామన్నపేట, ఏప్రిల్ 26 : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. చిన్నారులకు ఎల్‌కేజీ, యూకేజీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హేమలత మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో చిన్నారులకు ఎల్‌కేజీ, యూకేజీ విద్య అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారత సభ్యులు భార్గవి, నిఖిత, అంగన్‌వాడీ టీచర్ ప్రవీణ పాల్గొన్నారు.

వరంగల్ సభకు ఉద్యమ స్ఫూర్తితో తరలిరావాలి

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

హాలియా, ఏప్రిల్ 22 : వరంగల్‌లో నేడు జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు పార్టీ నాయకులు, అభిమానులు ఉద్యమ స్ఫూర్తితో తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం హాలియాలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అవస్థలపాలు చేస్తుందన్నారు. ప్రజలకిచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. రుణమాఫీ కాక, రైతుబంధు అందక, సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలయ్యారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పరిపాలన గాలికి వదిలేసి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారన్నారు. తూశాడని అన్నారు. అందుకే ప్రజలంతా తిరిగి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పాలన రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఓరుగల్లు సభకు నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి కదలివెళ్లే బీఆర్ఎస్ దండును చూసి కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు యడవల్లి మహేందర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు వడ్డె సతీశ్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, యూత్ అధ్యక్షుడు సైదాచారి, నాయకులు సురభి రాంబాబు, గడ్డం రమణ, కళ్యాణి, దుండిగల్ల శ్రీను, ఎల్లయ్య పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు సమస్యలు పరిష్కరించాలని వినతి

చౌటుప్పల్, ఏప్రిల్ 26 : చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో 40వేల లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంక్ నిర్మించాలని, కొత్త బోరు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మార్కెట్ పాలకవర్గ సభ్యులు శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మార్కెట్‌కు ధాన్యం అధికంగా వస్తుండడంతో సీసీ సరిపోవడం లేదని తెలిపారు. కొత్తగా సీసీని, రైతుల కోసం విశ్రాంతి భవనాన్ని నిర్మించాలని వినతిలో కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, సప్పిడి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE
(C/o. NCL Industries Limited - Nagarjuna Cement)
Simhapuri, Mattampally Mandal, Suryapet District – 508204

WALK-IN INTERVIEW

Teachers for EVS (Primary), Hindi (Middle School), Computer Instructor. – B.Ed Graduates in relevant subjects having a minimum of 2 years' experience in reputed Schools.

Vice-Principal having B.Ed and minimum 3 years experience in similar positions of reputed schools.

Candidates meeting the above criteria may **walk-in** for an interview, with their testimonials between **8.30 am and 5.00 pm on 28th, 29th & 30th April 2025** at **NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE** Simhapuri, Mattapalli Village Mattampally Mandal, and Suryapet District – 508204.

Contact No: +91 9490436818 or +91 7997991494.

ఉగ్ర దాడులను వ్యతిరేకిస్తూ యాదగిరిగుట్టలో నిరసన

యాదగిరిగుట్ట దేవస్థానం ఈఓ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 26 : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల మారణకాండను నిరసిస్తూ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం నల్ల బ్యాడ్జీలు, ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి నివాళి అర్పించారు. వారి ఆత్మకు శాంతి కలిగి వైకుంఠ ప్రాప్తి కలుగాని, కుటుంబ సభ్యులకు మనోధైర్యంతోపాటు స్వామివారి ఆశీస్సులు కలుగాలని ప్రార్థించారు. ఇలాంటి దాడులు జరుగకుండా దేశం సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ భాస్కర్‌రావు, డీఈఓ దోర్భల భాస్కర్‌శర్మ, ప్రధానార్చకులు నల్లన్‌థీఘుళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వేంకటాచార్యులు, దేవస్థాన ఉద్యోగ సంఘం అధ్యక్షుడు గజవెల్లి రమేశ్‌బాబు, అధికారులు, ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

నర దిష్టి తొలగిస్తామని డబ్బు వసూలు

- మోసం చేసిన యువకులకు దేహశుద్ధి.. పోలీసులకు అప్పగింత

ప్రజలను మోసగిస్తున్న యువకులను నిలదీస్తున్న గ్రామస్తులు

మోత్కూరు, ఏప్రిల్ 26 : నర దిష్టి తొలగిస్తామని నమ్మబలికి ప్రజలను మోసగిస్తున్న ముగ్గురిని పట్టుకొని గ్రామస్తులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన మండలంలోని పనకబండ గ్రామంలో శనివారం జరిగింది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన కళ్లెం విజయ్, జీవన్‌లాల్, కృష్ణ ఆంజనేయస్వామి మాలలను ధరించి ఇటీవల గ్రామాల్లో తిరుగుతూ అన్నప్రసాదం వితరణ చేస్తామన్నారు. నర దిష్టి తొలగిస్తామని, సంతానం లేని వారి పేరున పూజలు చేయిస్తామని నమ్మబలికి వేలల్లో డబ్బులు వసూలు చేశారు. మళ్లీ శనివారం పనకబండ గ్రామానికి వచ్చిన సదరు మాలధారులు.. కిరాణం షాపు యజమాని సతీశ్ వద్దకు వచ్చి నర దిష్టి ఉంది తొలగిస్తాం.. రూ.19వేలు ఇవ్వాలని అడిగారు. నమ్మిన సతీశ్ రూ.11వేలు ఇచ్చేందుకు ఒప్పుకొని రూ.2300 ఫోన్ పే చేశాడు. మాలధారణ వేషం ధరించి మోసం చేస్తున్న యువకుల విషయం తెలియడంతో గ్రామస్తులు వారిని పట్టుకొని గ్రామ పంచాయతీలో నిర్బంధించారు. వారికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

నల్లగొండ - ఆలేరు బస్సును పునరుద్ధరించాలి

రాస్తారోకో చేస్తున్న అఖిలపక్ష నాయకులు

మోటకొండూర్, ఏప్రిల్ 26 : నల్లగొండ – ఆలేరు బస్సును పునరుద్ధరించాలని కోరుతూ మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో రాయగిరి – మోత్కూర్ ప్రధాన రహదారిపై అఖిలపక్ష నాయకులు శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోటకొండూర్ మండలం ఏర్పడి ఆరు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో నల్లగొండ వయా మోటకొండూర్ మీదుగా ఆలే